క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తానూరు: లోకేశ్వరం మండలం కన్కాపూర్‌లో ఈనెల 29న నిర్వహించే బుద్ధ విగ్రహావిష్కరణకు తరలిరావాలని భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలే అన్నారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ మనవడు భీంరావ్ యశ్వంత్‌రావ్ అంబేద్కర్ హాజరవుతారని.. సభ్యులు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బౌద్ధమహాసభ నాయకులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు

కుంటాల : ఆయిల్‌పాం సాగుతో మంచి లాభాలు వస్తాయని ఏరియా కోర్డినేటర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విఠాపూర్ గ్రామంలో లింగారెడ్డి అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్‌పాం తోటను పరిశీలించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గల్లపురం లక్ష్మీ రమేశ్, క్లస్టర్ ఆఫీసర్ ఆముదారి శ్రీనివాస్, రవి, తదితరులు ఉన్నారు.

అందుబాటులో యూరియా

ముథోల్: మండలంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు యూరియా డీఏపీ, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. ఆసక్తి గల రైతులు కేంద్రంలో ఆధార్ జిరాక్స్‌తో సంప్రదించాలని పేర్కొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత



రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీవో నాగమణి

లక్ష్మణచాంద: బాలికల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి పేర్కొన్నారు. బుధవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వడ్యాల్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సమాజానికి ఆడపిల్లలు మణిహారమన్నారు. ముందుగా బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. సూపర్‌వైజర్ భాగ్యవతి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, రాజమణి, గంగామణి, కమల, లలిత, వెంకటలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

అతివేగం, నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

ముథోల్: అతివేగం, నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ముథోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. బుధవారం ముథోల్‌లో వాహనదారులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి నడపడం వంటి కారణాలు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం మైనర్లకు వాహనాలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వినతిపత్రం అందజేత



ఏవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: రెండేళ్లలో బజరంగదళ్ కార్యకర్తలను హత్య చేసిన ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్తు, బజరంగదళ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్‌లో ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ ప్రణయ్, అనిల్, ప్రభాకర్, కపిల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభలో జిల్లా నేతలు



సభ వద్ద మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, బాపురావ్

భైంసా: జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సీఎం కేసీఆర్ ఖమ్మంలో నిర్వహించిన బహిరంగసభకు జిల్లా నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఇతర నేతలు సభకు తరలివెళ్లారు.

‘కత్తెర’ను జయించిన మక్క

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వ్యవసాయాధికారులు
- జిల్లా వ్యాప్తంగా లక్షా 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు



లక్ష్మణచాందలో సాగు చేసిన మొక్కజొన్న పంట

లక్ష్మణచాంద: వ్యవసాయాధికారుల సూచనలు రైతులు పాటించడంతో జిల్లాలో మొక్కజొన్న పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్న కత్తెర పురుగు ఉధృతి తగ్గింది. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేనులో పురుగును మొదటి దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంతే నష్టాన్ని తగ్గించారు. ప్రస్తుతం తెగులు తగ్గినానిర్లక్ష్యంగా ఉంటే మళ్లీ కత్తెర పురుగు పంటను ఆశించే అవకాశం ఉందని.. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

లక్షా 20వేల ఎకరాల్లో సాగు..

జిల్లావ్యాప్తంగా లక్షా 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. ఇందులో 80వేల ఎకరాలకు కత్తెర తెగులు సోకింది. వ్యవసాయాధికారుల సూచనలు పాటించడంతో పురుగు తగ్గి పంట ఆశాజనకంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

ఫలించిన వ్యవసాయాధికారుల సూచనలు..

రైతు ఎంత కష్టపడినా.. పంటను ఆశించే పురుగు నివారణకు చర్యలు తీసుకోకుంటే కష్టమే. మొక్కజొన్న పంటకు కత్తెర తెగులు సోకడంతో అన్నదాతలు తీవ్రంగా ఆందోళన చెందారు. ఈ సమయంలో వ్యవసాయాధికారులు అన్నదాతలకు అండగా నిలిచారు. డీఏవో అంజిప్రసాద్‌తో పాటు ఏవోలు, 78 క్లస్టర్ల పరిధిలోని ఏవోలు నిత్యం గ్రామాల్లో పర్యటించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

తీసుకున్న జాగ్రత్తలివే..

మొక్కజొన్న పంటను ఆశించి ఆకులను, కాండాన్ని తొలిచేది కత్తెర పురుగు. దీని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారులు సూచించారు. పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు, వేపనూనె, పురుగు మందుల పిచికారీ విధానంపై అవగాహన కల్పించారు. మొక్కజొన్న చేను చుట్టూ నాలుగు నుంచి ఐదు వరుసల వరకు గడ్డి పెంచడం వల్ల పంటకు నష్టం తగ్గింది. ఎకరాకు లీటర్ వేపనూనెను పిచికారీ చేయడంతో పురుగు ఉధృతి తగ్గింది. దీనిని ప్రారంభ దశలోనే నియంత్రించకుంటే 50శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మొక్కజొన్న పంటకు కత్తెర తెగులు సోకడంతో తనతో పాటు ఏవోలు, ఏఈవోలు కలిసి నిత్యం గ్రామాల్లో పర్యటించాం. రైతులు అధైర్యపడకుండా సూచనలు చేస్తూ తెగులు నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాం. ప్రస్తుతం తెగులు అయినా రైతులు కొన్ని రోజుల వరకు అప్రమత్తంగా ఉండాలి.

– అంజిప్రసాద్, డీఏవో,నిర్మల్

రెండుసార్లు పిచికారీ చేశా



నేను ఈసారి ఏడెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నా. పంటకు కత్తెర తెగులు సోకడంతో వ్యసాయాధికారి ప్రవీణ్‌కుమార్, ఏఈవో ఉమా మహేశ్వరి వద్దకు వెళ్లి సమస్య వివరించా. వారు చెప్పిన పురుగు మందులను రెండుసార్లు పిచికారీ చేశా. పంటకు కత్తెర తెగులు తగ్గింది. – అశోక్, చింతల్‌చాంద

దిగుబడి వస్తుందనే నమ్మకం



లాభాలు వస్తాయని మొక్కజొన్న సాగు చేస్తే కత్తెర పురుగు సోకింది. కొంత ఆందోళన చెందాం. కాని అధికారుల సూచనల మేరకు పురుగు మందులు పిచికారీ చేయడంతో తెగులు తగ్గింది. మంచి దిగుబడి వస్తుందనే నమ్మకం ఉంది. – చిట్యాల లక్ష్మి, రాచాపూర్

ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయా పార్టీల నాయకులు

నిర్మల్‌టౌన్: రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహనీయుడు ఎన్టీఆర్ సేవలు మరువలేనివని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, నరహరి, భూషణ్‌రెడ్డి, టీడీపీ నాయకులు సిరికొండ రమేశ్, భీంరెడ్డి, రమేశ్, పాలిశెట్టి శ్రీకాంత్, వెంకన్న, నర్సయ్య, రెహమాత్, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందించిన దాతలు



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సారంగపూర్: మండలంలోని ప్యారమూర్ దత్తాత్రమంలో అదనపు గదుల నిర్మాణానికి గ్రామానికే చెందిన ఉపాధ్యాయుడు పోతుగంటి లక్ష్మణ్ తన వంతుగా రూ.51వేలను బుధవారం విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా విరాళం అందించిన దాతను ఆలయ నిర్వాహణ కమిటీ నాయకులు ఘనంగా సత్కరించారు.

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మైలారపు భూమన్న బుధవారం సత్యనారాయణ స్వామి పీఠాన్ని విరాళంగా అందజేశారు. అంతకుముందు ఎఫ్ఎస్ఓ సీతారాం రూ.10వేలను విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయంలో జరిగిన పల్లకిసేవ, భిక్షలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు కొత్తపెల్లి సురేశ్, భక్తులు ఉన్నారు.

‘గురుకులం’లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ఖానాపూర్: పట్టణంలోని మైనార్టీ గురుకులంలో 2023–24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ప్రిన్సిపాల్ ఎం.సత్యం తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో ప్రజాప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, 6,7,8 తరగతుల్లో కేవలం ముస్లిం విద్యార్థులకు మాత్రమే ఖాళీగా ఉన్న సీట్ల కోసం రాతపరీక్ష లేకుండా ప్రవేశాలు కల్పిస్తారన్నారు. ఐదో తరగతిలో అన్ని వర్గాల విద్యార్థులకు రాతపరీక్ష లేకుండా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈనెల 30లోగా పాఠశాలలో సంప్రదించాలని.. నాన్ మైనార్టీలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్, మెహరాజ్, సర్జిల్, తదితరులు పాల్గొన్నారు.

‘కంటివెలుగు’పై అవగాహన ర్యాలీలు



భైంసారూరల్: దేగాంలో ర్యాలీ తీస్తున్న సిబ్బంది



రిపోర్టు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్



పరిశీలిస్తున్న కుభీర్ తహసీల్దార్ విశ్వంభర్



గాంధీనగర్‌లో అవగాహన కల్పిస్తున్న నాయకులు

భైంసారూరల్: నేటి నుంచి ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని దేగాం గ్రామంలో కంటివెలుగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ శివకృష్ణ, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మున్యాల్‌తండాలో అదనపు కలెక్టర్..

దస్తురాబాద్: కంటివెలుగు శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. బుధవారం మండలంలోని మున్యాల్ తండాలో కంటివెలుగు ఏర్పాట్లను పరిశీలించారు. 18ఏళ్ల నిండిన వారంతా కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట తహసీల్దార్ లక్ష్మీ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కామేశ్వర్, సర్పంచ్ సురేశ్‌నాయక్ ఉన్నారు.

కుభీర్:మండలంలోని పార్డి(బి)గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం తహసిల్దార్ విశ్వంబర్ పరిశీలించారు.ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.మండలంలో గురువారం కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సంతోష్,అవినాష్ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని గాంధీనగర్‌లో కంటివెలుగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శిబిరం సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ సూచించారు. కౌన్సిలర్ కావలి సంతోశ్, కమిషనర్ రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.

పెంబి: మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, అధికారులు కంటివెలుగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు, ఆర్ఐ హుస్సేన్, ఆశావర్కర్లు ఉన్నారు.

కుంటాల : మండలంలోని పాతవెంకూర్‌లోని శిబిరం ఏర్పాట్లను తహసీల్దార్ కలీం పరిశీలించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ శృతి, వైద్యురాలు శృతిరెడ్డి, ఎంపీవో రహీం తదితరులు ఉన్నారు.

కడెం: కంటివెలుగుపై అవగాహన కల్పించేందుకు తహసీల్దార్ గజానన్ బుధవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింబాద్రి, వైద్యాధికారి అనిల్, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

తానూరు: మండలంలోని దాగాం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని తహసీల్దార్ వెంకటరమణ పరిశీలించారు. సర్పంచ్ సావిత్రి, కార్యదర్శి తిరుపతిరెడ్డి, సాయినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: కంటివెలుగు శిబిరాలను పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన పలు కంటివెలుగు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అందించే సేవలపై సూచనలు చేశారు. వారి వెంట హెచ్ఈవో కలీమొద్దీన్ ఉన్నారు.

నేడు మంత్రి పర్యటన

లక్ష్మణచాంద: మండలంలో గురువారం రాష్ట్ర మంత్రి ఐకేరెడ్డి పర్యటిస్తారని ఎంపీడీవో మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మండలకేంద్రంలోని రైతువేదికలో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అధికారులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామంలో గౌడిసెల లక్ష్మణ్‌గౌడ్ ఇటీవల మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబసభ్యులను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ముష్కం రామకృష్ణగౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా రూ.10వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నేరేళ్ల రామగౌడ్, జిల్లా కార్యదర్శులు నాగేశ్, పవన్‌గౌడ్, రాజురసర్పంచ్ ముత్తగౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు రమేష్‌గౌడ్, స్వామిగౌడ్, భూమాగౌడ్, నరేశ్‌గౌడ్, గంగామణి ఉన్నారు.

విధుల నుంచి మినహాయించాలి



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఖానాపూర్: కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనాలనే విధుల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ అన్నారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఫారుఖ్‌తోపాటు ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ స్వామిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనాలని ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను వదిలి తాము బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. శిబిరానికి వచ్చే అధికారులు, సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేయాలని తమకు ఆదేశాలు, నిధులు రాలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు లీలారాణి, నాయకులు పుష్ప, చందురాణి, వరలక్ష్మి, సుకన్య, చంద్రకళ, వనమాల, అనుపమ, మమత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా



తిర్పెల్లిలో మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని వేళల అండగా ఉంటానని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మణచాంద, తిర్పెల్లి, పీచర, మల్లాపూర్, పార్‌పెల్లి, రాచాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఒక్కో గ్రామంలో కార్యకర్తలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. పేరుపేరునా పలకరిస్తూ వారిలో ఉత్తేజం నింపారు. ఈనెల 31న జిల్లాకేంద్రంలో నిర్మల్ నియోజకవర్గంలోని కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని అందరూ రావాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు గంగన్న, దిలావర్‌పూర్ జెడ్పీటీసీ రమణారెడ్డి, ఎంపీటీసీ నర్సారెడ్డి, రాజేశ్వర్, సర్పంచ్ ముత్యంరెడ్డి, చిన్నయ్య, ముత్యంరెడ్డి, రాజు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన దిలావర్‌పూర్ ఎంపీడీవో మోహన్‌రెడ్డి తల్లి గడ్డం నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం బాధిత కుటుంబాన్ని జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట ఎంపీడీవో సల్మాన్‌రాజ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కపిల్ ఉన్నారు.

బీర్నందిలో..

ఖానాపూర్: మండలంలోని బీర్నంది గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త బోలవేణి రవి మంగళవారం మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబాన్ని పెంబి జెడ్పీటీసీ జానుబాయి పరామర్శించారు. బావాపూర్ తండాలో లావుడ్య జూలీబాయి మృతి చెందగా ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. గోపాల్‌రెడ్డి, ఎనగందుల రవి, రాజేందర్ ఉన్నారు.

ఖానాపూర్: అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్యను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాయల చంద్రశేఖర్ పరామర్శించారు. బుధవారం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల నివాసానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంకుశ్‌రావు సుదర్శన్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

వార్షికోత్సవం విజయవంతం చేయాలి

కుంటాల : మండల ప్రజల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయ మూడో వార్షికోత్సవం ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈసందర్భంగా 11రోజుల పాటు దీక్ష స్వీకరించేవారు స్థానిక గజ్జలమ్మ ఆలయంలో సంప్రదించాలని కోరారు. గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

ఖానాపూర్: నేరాల నియంత్రణకు ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేసుకోవాలని ఎస్సై ఆర్.శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో కాలనీవాసులకు సీసీ కెమెరాల ఉపయోగాలను వివరించారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

కుంటాల : మండలంలోని ఓలా గ్రామంలో స ర్పంచ్ కనిష్ ఫాతిమా ఆధ్వర్యంలో ప్రారంభించిన కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. ప్రథమ స్థానంలో నిలిచిన హనుమాన్‌యూత్‌కు రూ.ఐదు వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన నుమాను యూత్‌కు రూ.2500 నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఎంపీటీసీ కట్ట రవి, హై మ్మద్ పాషా, గ్రామపెద్దలు శరత్ గౌడ్, లతీఫ్, దేవిదాస్, రవి పాల్గొన్నారు.

పోరాటాలతోనే ‘పోడు’ సమస్య పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాజన్న

ఖానాపూర్: పోరాటాలతోనే పోడుభూముల సమస్య పరిష్కారం అవుతుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. బుధవారం మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలోని కుమురంభీంనగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ మండలశాఖ సమావేశంలో మాట్లాడారు. ఏళ్లుగా ఆదివాసీ, ఇతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అర్హులకు పోడుహక్కు పత్రాలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంకుశ్‌రావు, ఎల్లయ్య, ముస్కె శంకర్, అడ్డగట్ల శంకర్, లచ్చన్న, సుదర్శన్, శ్రీనివాస్, జైతు, కర్ణు, భీంరావు, బాదు, మోహన్ తదితరులు ఉన్నారు.

పెంబిలో మాజీ ఎంపీ పర్యటన



రైతుతో మాట్లాడుతున్న రమేశ్ రాథోడ్


పెంబి: రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. కమ్మరి, వడ్రంగి వృత్తి చేస్తున్న వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, బీజేపీ మండల అధ్యక్షుడు సదాశివ్, రామేశ్వర్‌రెడ్డి, సంతోశ్, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, రమేశ్ ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	50
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : వీరసింహారెడ్డి
నారాయణ : వారసుడు
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య